# క్రైస్తవ ఐక్యత కొరకైన ప్రార్ధనా వారము -2023

## మేలు చేయుము:న్యాయమును వెదుకుము (యెష 1:17)

## ఐక్యతారాధన క్రమము

**పల్లవి:**

**కూడుకొనుటకైన పిలుపు:-**

సహోదరి మరియు సహోదరులారా,తండ్రి,కుమార,పరిశుద్ధాత్మ నామమున మనము ఇక్కడ కూడుకొని ఉన్నాము. నీళ్ళతో బాప్తిస్మము పొందుకొనిన మనము క్రీస్తు శరీరం లో అవయవములుగా చేర్చబడ్డాము కాని ఇంకా మన పాపముల వలన ఒకరికి ఒకరు బాధ మరియు గాయపర్చబడుచున్నారు.

మంచి చేయడంలో మనం విఫలమయ్యాము.మనము తీవ్రమైన అణచివేత ఎదురైనప్పుడు న్యాయమును కోరలేదు,విధవరాళ్ళ పట్ల,అనాధాల పట్ల శ్రద్ధ చూపకుండా దేవుడు మనకిచ్చిన ఆజ్ఞలను విస్మరించాము (యెష.1:17).

మనమందరము కలిసి మనము చేసిన అలాగే చేయలేకపోయిన కార్యముల గురించి ఆలోచించి మంచి చేయడం మరియు న్యాయంను వెదకటం నేర్చుకుందాము.

మన విభజనలు అధిగమించడానికి,సంఘాల విచ్ఛిన్నానికి దోహదపడే సంఘములో పాతుకుపోయిన పద్ధతులు మరియు నిర్మాణాలను నిర్మూలించడానికి మనకు దేవుని దయ అవసరము.

మనమందరం కలిసి క్రైస్తవులుగా కలిగి ఉన్న ఐక్యతను బలోపేతం చేయడానికి దేవునికి ప్రార్ధన చేయాలి. “దేవా! మా మధ్యలో ఉన్న వైవిధ్యం లోని గొప్పదనాన్ని ధైర్యంతో చూడగలిగేలా మా హృదయాలను తెరువుమని విశ్వాసముతో ప్రార్థించుచున్నాము”.

**Hymn**

**స్వాగత పలుకులు:**

**పశ్చాత్తాపము&క్షమాపణ కొరకైన పిలుపు:-**

యెషయా 1:12-18 భాగము ద్వారా పశ్చాత్తాపము&క్షమాపణ కొరకు ప్రార్ధన

**నాయకుడు:-** ప్రవక్తయైన యెషయా మాటలతో మన పాపములను ఒప్పుకోవడానికి కోరబడుచున్నాము.

**పాఠకుడు 1:-** నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్న వాడెవడు? మీ నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము దాని నికను తేకుడి (యెషయా 1:12-13).

**సంఘము:-** ప్రభువా! మేము నీ యెదుట వినయముగా నడుచుకోకుండా మిమ్ములను ఆరాధించినందుకు మమ్మును క్షమించండి .

**మౌనము:**

**పాఠకుడు 2:-** అమావాస్యయు విశ్రాంతిదినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి పాపుల గుంపుకూడిన ఉత్సవ సమాజమును నే నోర్చజాలను. మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు అవి నాకు బాధకరములు వాటిని సహింపలేక విసికియున్నాను.(యెషయా 1:13b-14)

**సంఘము:-**ప్రపంచములోని వలసవాదంలో ఉన్న చెడులో సంఘాలుగా మేము భాగస్వామ్యము కల్గిఉన్నందుకు క్షమాపణ కోరుచున్నాము.

**మౌనము:**

**పాఠకుడు 3:-** మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను మీ చేతులు రక్తముతో నిండియున్నవి(యెషయా 1:15).

**సంఘము:-** మీ సృష్టి యొక్క వైవిధ్య సామరస్యాన్ని అణచివేసే అన్యాయముతో కూడిన మా పాపములు క్షమించమని వేడుకొనుచున్నాము.

**మౌనము:**

*(పాఠకుడు చదువుతున్న ప్పుడు అధ్యక్షుడు కూజాతో బేసిన్ లో నీళ్ళను నెమ్మదిగా పోయాలి)*

**పాఠకుడు 4:-** మిమ్మును కడుగుకొనుడి శుద్ధి చేసికొనుడి. మీ దుష్క్రియలు నాకు కనబడకుండ వాటిని తొలగింపుడి. కీడుచేయుట మానుడి మేలుచేయ నేర్చుకొనుడి న్యాయము జాగ్రత్తగా విచారించుడి, హింసించబడు వానిని విడిపించుడి తండ్రిలేనివానికి న్యాయము తీర్చుడి విధవరాలి పక్షముగా వాదించుడి(యెషయా 1:16-17).

**సంఘము:-** బాప్తిస్మపు జీవ జలాలతో మేము పరిశుద్ధులుగా కడగబడిన రీతిగా మేము ఒకరితో ఒకరము అలాగే సృష్టితో కోల్పోయిన సంబంధంను పునరుద్ధరిస్తు మమ్ములను క్షమించండి.

**మౌనము:**

**పాఠకుడు 5:-** యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు రండి మన వివాదము తీర్చుకొందము మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమము వలె తెల్లబడును కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగును(యెషయా 1:18).

**నాయకుడు:-** న్యాయముగా నడుచుకొనుటకును ,ప్రేమ కల్గి ఉండుటకును ,దయకల్గి వినయముతో దేవుని ఎదుట నడుచుకొనునట్లు దేవుడు తన కనికరం వలన మన పాపముల నుండి మనలందరిని విడుదల చేయును గాక!

**మౌనము:**

**నాయకుడు:-** సర్వశక్తిమంతుడైన దేవుడు మన ప్రార్థనలను వింటాడు, మనపై దయ చూపి మన పాపాలను క్షమించును.

**సంఘము:-** దేవునికి కృతజ్ఞతలు.

**ప్రార్థన:-** మా అందరి దేవా!మేము మీ ముందుకు వచ్చి అన్యాయము,విభజనలతో కూడిన పాపములను ఒప్పుకొనే అవకాశం మాకు అనుగ్రహించినందుకు మా హృదయాలతో,శరీరాలతో మీకు కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము.
మీరు సృష్టించిన సృష్టిలో అందమైన వైవిధ్యంలో ఐక్యమైన మేము పరిశుద్ధమైన కుటుంబముగా కలిసి మీ ముందుకు వస్తున్నాము .మాలో కొందరు స్థానిక ప్రజలు, కొందరు బానిసలుగా చేయబడ్డ వారి వారసులు, కొందరు బానిసల వారసులు,కొందరు వలసదారులు, కొందరు శరణార్థులు, కానీ మేమందరము క్రీస్తు యొక్క శరీరంలో భాగమై ఉన్నాము.
బాప్తీస్మము యొక్క జీవ జలములతో ఎర్రగా ఉన్న మా పాపములను కడిగినందుకై మిమ్మల్ని స్తుతిస్తున్నాము. మేము స్వస్థపర్చబడి ప్రియమైన సంఘములో,దేవుని కుటుంబములో భాగమైనాము. సృష్టికర్తవైన దేవా, మేము మీకు మా కృతజ్ఞతలు మరియు స్తోత్రాలను సమర్పిస్తున్నాము.
కలిసి ప్రయాణించే ఈ యాత్రలో, ప్రజలందరికి పంచబడిన,ఆమోదించబడిన పవిత్రమైన జ్ఞానమును అర్థం చేసుకొనుటకు అలాగే ఆ జ్ఞానములో అభివృద్ధి పొందుటకు మా హృదయములను, కళ్ళను తెరిచినందుకు ఉత్సహించుచున్నాము.ఒకరితో ఒకరము ఐక్యతను కలిగి ఆలింగనము చేసుకోడానికి, అలాగే మీ సృష్టి మధ్యలో పరిశుద్ధాత్మ ద్వారా మనమందరము ఒకే కుటుంబము అని గుర్తు చేయబడడానికి సహాయం చేయండి.

**సంఘము:-** ఆమేన్

**Hymn**

**పత్రికల పాఠము చదువుట -ఎఫెసి 2:13-22**

**కీర్తన 42(ప్రతి స్పందన పాఠము )**

**పాఠకుడు:-** దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది. నా ప్రాణము దేవునికొరకు తృష్ణగొనుచున్నది జీవము గల దేవునికొరకు తృష్ణగొనుచున్నది దేవుని సన్నిధికి నేనెప్పుడు వచ్చెదను? ఆయన సన్నిధిని నేనెప్పుడు కనబడెదను?

**సంఘము:-** దేవుని యందు నిరీక్షణ ఉంచుము.నేను మళ్ళీ ఆయనను స్తుతిస్తాను.

**పాఠకుడు:-** నీ దేవుడు ఏమాయెనని వారు నిత్యము నాతో అనుచుండగా రాత్రింబగళ్లు నా కన్నీళ్లు నాకు అన్నపానము లాయెను. నీ దేవుడు ఏమాయెనని వారు నిత్యము నాతో అనుచుండగా రాత్రింబగళ్లు నా కన్నీళ్లు నాకు అన్నపానము లాయెను. జనసమూహముతో పండుగచేయుచున్న సమూహముతో నేను వెళ్లిన సంగతిని సంతోషముకలిగి స్తోత్రములు చెల్లించుచు నేను దేవుని మందిరమునకు వారిని నడిపించిన సంగతిని జ్ఞాపకము చేసికొనగా నా ప్రాణము నాలో కరగిపోవుచున్నది.

**సంఘము:-** దేవుని యందు నిరీక్షణ ఉంచుము.నేను మళ్ళీ ఆయనను స్తుతిస్తాను.

**పాఠకుడు:-** నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము. ఆయనే నా రక్షణకర్త అనియు నా దేవుడనియు చెప్పుకొనుచు ఇంకను నేను ఆయనను స్తుతించెదను.

**సంఘము:-** దేవుని యందు నిరీక్షణ ఉంచుము.నేను మళ్ళీ ఆయనను స్తుతిస్తాను.

**పాఠకుడు:-** అయినను పగటివేళ యెహోవా తన కృప కలుగ నాజ్ఞాపించును రాత్రివేళ ఆయననుగూర్చిన కీర్తనయు నా జీవదాతయైన దేవునిగూర్చిన ప్రార్థనయు నాకు తోడుగా ఉండును. కావుననీవేల నన్ను మరచి యున్నావు? శత్రుబాధచేత నేను దుఃఖాక్రాంతుడనై సంచరించ వలసి వచ్చెనేమి అని నా ఆశ్రయదుర్గమైన నా దేవునితో నేను మనవి చేయుచున్నాను.

**సంఘము:-** దేవుని యందు నిరీక్షణ ఉంచుము.నేను మళ్ళీ ఆయనను స్తుతిస్తాను.

**పాఠకుడు:-** నీ దేవుడు ఏమాయెనని నా శత్రువులు దినమెల్ల అడుగుచున్నారు. వారు తమ దూషణలచేత నా యెముకలు విరుచు చున్నారు. నా ప్రాణమా, నీవేల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము, ఆయనే నా రక్షణకర్త నా దేవుడు ఇంకను నేనాయనను స్తుతించెదను.

**సంఘము:-** దేవుని యందు నిరీక్షణ ఉంచుము.నేను మళ్ళీ ఆయనను స్తుతిస్తాను.

**సువార్తల పాఠము పరి.మత్తయి 25:31-40**

**Hymn**

**ప్రసంగం:-***(కొద్ది సేపు మౌనం/సంగీతం)*

**మైలు రాళ్ళు/కథలు:-** *(కథలు చెప్పడానికి ఇద్దరిని లేక ముగ్గురుని ముందుకు ఆహ్వానించాలి)*

**నాయకుడు:-**కొన్ని కథలను మనం విందాము.సజీవ గాథలుగా కొనసాగడానికి సజీవమైన రాళ్ళ వలె ఆ గాథలకు మనం సాక్షులముగా ఉందాము.ప్రతి కథ ద్వారా క్రీస్తు శరీరం కట్టబడుతు మెరుగు పర్చబడుతుంది. మన కథలు మన క్రైస్తవ ఐక్యతకు మూల రాయి అయిన క్రీస్తు కథతో ముడిపడి ఉన్నాయి.దేవుడు మనకు సహవాసం ఉండేలా ఏవిధంగా సృష్టించాడో అలాగే మన కథలు కూడా సహవాసానికి కలపబడాలి.మనము మన సిద్ధాంతములను(రాళ్ళను) గట్టిగా పట్టుకొని కథలను విందాము.

*కథలు చెప్పు వారు సాక్షములు చెప్పుదురు.ప్రతి కథ చివరన ఆరాధికులు ఈ క్రింది విధంగా ప్రతిస్పందించాలి*

**సంఘము:-** 'మేలు చేయుము, న్యాయంను వెదకుము ' అనే యెషయా ప్రవక్త యొక్క పిలుపుకు ప్రతిస్పందించడానికి నేను కట్టుబడి ఉన్నాను.

**Hymn**

**విజ్ఞాపన ప్రార్ధనలు:-**

**నాయకుడు:-**తండ్రి,కుమార,పరిశుద్ధాత్ముడైన దేవుని ముందుకు విశ్వాముతో,నమ్మకముతో ప్రార్ధన ద్వారా వస్తున్నాము:

సృష్టికర్తవైన దేవా!ఈ రోజు మేము జరిగించిన క్రియల పరిణామాలను బట్టి కొందరు కొనసాగించలేని జీవితాలను అలాగే మరి కొందరు సమృద్ధిన జీవితాలను జీవించే పరిస్థితులలో ఉన్నాము.మేము ఈ సృష్టిని గౌరవిస్తూ మీరు మాకు అందించిన వనరులను బాధ్యతాయుతంగా అందరి ప్రయోజనం కోసం ఏ విధంగా వాడాలో మేము నేర్చుకొనేలా మాకు బోధించండి.ఈ సృష్టి మూలుగుతూ మీకు మొర్ర పెట్టుచున్నది.

**సంఘము:- మాకు నేర్పించండి మరియు మార్గం చూపించండి.**

**నాయకుడు:-** కనికరము గల దేవా, మేము మీ ప్రజల మధ్య సృష్టించిన విబేధాలను, ఒకరికి ఒకరము కలిగించుకొనుచున్న హానిని,నష్టాన్ని సరిదిద్దుకొనుటలో మాకు సహాయం చేయండి.క్రీస్తు ఏ విధంగా నూతన సృష్టిలో నూతన సమాజం ప్రారంభం అవడానికి పరిశుద్ధాత్మను తన శిష్యుల మీద ఊదాడో

,మాలో ఉన్న విబేధాలను తీసివేయడానికి మీ కృపను పంపండి,యేసు ప్రార్ధించిన ఐక్యతను మాకు బహుమానముగా ప్రసాదించండి.

**సంఘము:- మాకు నేర్పించండి మరియు మార్గం చూపించండి.**

**నాయకుడు:-** క్రీస్తు మీరు మార్గము,సత్యం మరియు జీవం,విభజించే గోడలను బద్దలుకొట్టి, నిర్బందించే పక్షపాతాన్ని తీసివేస్తూ మీరు భూ లోకములో చేసిన మంచి పరిచర్య న్యాయమును మూర్తీభవించుచున్నది.మేము అనేకులమైనప్పటికి మీలో మేము ఒక్కటిగా ఉన్నామని గుర్తించడానికి మా మనస్సులను,హృదయాలను తెరవండి.

**సంఘము:- మాకు నేర్పించండి మరియు మార్గం చూపించండి.**

**నాయకుడు:-** పరిశుద్ధాత్మ మీరు ఈ భూమి యొక్క ముఖాన్ని నూతనంగా సృష్టించారు.పర్వత శిఖరాలు ,ఆకాశములోని ఉరుములు ,సరస్సుల యొక్క లయల సమూహాలు మనతో మాట్లాడుచున్నవి.

**సంఘము:- ఎందుకనగా మనము అనుసంధానించబడ్డాము.**

**నాయకుడు:-** నక్షత్రాల మందగింపు, ఉదయపు తాజాదనం, పువ్వుల పైన మంచు బిందువులు మనతో మాట్లాడుతున్నాయి.

**సంఘము:- ఎందుకనగా మనము అనుసంధానించబడ్డాము.**

**నాయకుడు:-** పేదలు,అణచివేయబడే వారు, సమాజనికి అట్టడుగు స్థాయిలో ఉన్నవారి స్వరాలు మనతో మాట్లాడుచున్నవి.

**సంఘము:- ఎందుకనగా మనము అనుసంధానించబడ్డాము.**

**నాయకుడు:-** అన్నింటికంటే మించి, "అబ్బా! తండ్రి" అని కేకలు వేయడానికి మన హృదయాలు పరితపిస్తున్నవి.

**సంఘము:-** మా తండ్రి.....

**ముగింపు ప్రార్ధన:-**

**నాయకుడు:-** శాశ్వతుడవైన దేవా! పరిశుద్ధ సంఘంగా కూడుకొన్న వీరి ముఖములను చూసి,మీరు వారిని ఎక్కడికైతే పంపదలచుకున్నారో అక్కడికే వారిని పంపండి.

పరిశుద్ధాత్మ ద్వారా మీ సృష్టి కోసం వారి చర్యలు ఉండులాగున, వారు కథలను చెప్పడానికి, మంచి చేయడానికి, న్యాయాన్ని వెతికేలా వారికి ప్రోత్సాహం అందించండి.

వారు ఒక్కటిగా ఉండేలా వారిని నిలబెట్టండి అందువలన ఈ లోకమునకు జీవం కల్గుటకు మీ యొక్క ఏకైక కుమారున్ని ఈ లోకములోనికి పంపారని లోకం నమ్ముతుంది.

**ఆశీర్వాదము:-**

**నాయకుడు:-** యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక;

యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించును గాక;

యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి

నీకు సమాధానము కలుగజేయును గాక.

**సంఘము:-** **ఆమేన్**

**HYMN**